# ప్రశ్నలు & సమాధానాలు

## ప్రశ్న 329: అంతరాత్మ మరియు చైతన్యం, మనోభావం మరియు అంతర్ జ్ఞానం

**జులై 20, 2024**

ఈ ప్రశ్న-సమాధానాలు ప్రొ. అనిల్ కుమార్ గారి సత్యోపనిషద్, సంపుటం 1, పేజీలు 190-195 నుండి తీసికొనబడినవి

**స్వామి! వేదాంతంలో కొన్ని పదాలతో మేము తారుమారు అవుతుంటాం. ఉదాహరణకి conscience (అంతరాత్మ) మరియు consciousness (చైతన్యం). అవి రెండూ ఒకటే అర్థం కలిగి ఉన్న పదాలు కాదా? పండితులని అడిగితే ఇంకా అస్పష్టత పెరుగుతుంది. conscience మరియు consciousness, ఈ రెండు పదాలకి అర్థాలు తెలియడం లేదు.**

భగవాన్: రెండిటికీ తేడా ఉంది. ఆ రెండు పదాలు ఒకటే అర్థం కాదు. ఇక్కడ మీరు మూడు పదాలు తెలుసుకోవాలి: subconscious, conscience, మరియు consciousness. ఇంద్రియముల కంటే కింద పని చేసేది subconscious (అంతఃశ్చేతన). కానీ conscience (అంతరాత్మ) ఇంద్రియముల కంటే అతీతంగా పని చేస్తుంది. Consciousness అనేది సర్వవ్యాప్తం.

ఒక చిన్న ఉదాహరణ: మన చుట్టూ గాలి ఉంటుంది. ఒక బెలూన్లో గాలి నింపుతాము. అది ఉబ్బుతుంది. ఇప్పుడు గాలి బెలూన్ లోపల, బయట కూడా ఉంది. ఆ బెలూన్ లో ఇంకా గాలి నింపితే అది పగిలిపోయి లోపల గాలి బయట గాలితో కలిసిపోతుంది. బెలూన్లో ఉండే గాలి subconscious (అంతఃశ్చేతన) అయితే బయట ఉన్న గాలి conscience (అంతరాత్మ).

మానవునిలో ఉండే దివ్యత్వమే conscience (అంతరాత్మ). అందరిలో ఉన్న దివ్యత్వము సర్వవ్యాప్తం, విశ్వవ్యాప్తం అయిన consciousness (అంతరాత్మ). ఆధ్యాత్మికంలో ఎన్నో సూక్ష్మమైన విషయాలు ఉంటాయి. అవి చక్కగా అర్థం చేసుకోవాలి.

**స్వామి! మేము అందరమూ భగవాన్ పై గాఢమైన భక్తి, అత్యంత ప్రేమ ఉంది అనుకుంటాం. కానీ మా మాటల్లో, చేతల్లో చాలా గర్వం, అహంకారం కూడా కనబడుతుంటాయి. ఏమి చేయాలి?**

భగవాన్: అహంకారం ఉన్నవాడికి భగవంతుడిని తెలుసుకోవడం, అనుభవించడం అసాధ్యం. నీరు ఎప్పుడూ కిందికే పారినట్లు అహంకారి తప్పక నశిస్తాడు. మీరు భగవంతుడిని ప్రేమిస్తామని చెప్తారు కానీ భగవంతుడు మీ ప్రేమను స్వీకరించాలి కదా? మీరు మీ స్నేహితునికి రిజిస్టర్డ్ ఉత్తరం పంపిస్తే దానికి రసీటు ఇవ్వాలి కదా?

అదే విధంగా భగవంతుడు మీ భక్తికి కరిగి, మీ ప్రేమకు స్పందించాలి. మీలో అహంకారం ఉన్నంత వరకు ఇది సాధ్యం కాదు.

ఒక రోజు కృష్ణుడు, అర్జునుడు ఒక బ్రాహ్మణుడు ఖడ్గం పట్టుకొని ఒక గరికను నములుతూ కూర్చొని ఉండడం చూసారు. అటువంటి విచిత్రమైన బ్రాహ్మణుడిని చూసి వారు ఆశ్చర్యపడ్డారు. మెల్లగా అతని వద్దకు చేరి

బ్రాహ్మణుడై ఉండి ఖడ్గం ఎందుకు పట్టుకున్నాడని మృదువుగా అడిగారు. ఆ బ్రాహ్మణుడు చెప్పాడు, "నేను నలుగురు మనుషుల కొరకు వెతుకుతున్నాను. వారిని చంపాలనుకొంటున్నాను." "ఎవరు వారు?" అని అడిగాడు కృష్ణుడు. ఆ బ్రాహ్మణుడు జవాబు చెప్పాడు, "నేను చంపాలనుకొంటున్న మొదటి వాడు నారదుడు. ఎల్ల వేళలా, ఎక్కడికి వెళ్ళినా నారాయణుడి వైభవం గురించి పాడుతూనే ఉంటాడు. దాంతో నారాయణుడు శాంతంగా ఉండలేడు. అందువల్ల నేను అతనిని చంపి వేయాలి."

"నేను చంపాలనుకున్న రెండో వాడు ప్రహ్లాదుడు అనే బాలుడు. అతని తండ్రి అతనిని అన్ని రకాలుగా హింసించాడు. నా ప్రభువు అతని విషంలో ఉండి రక్షించవలసి వచ్చింది. అతనిని పర్వత శిఖరం పైనుండి తోసి వేసినప్పుడు నా ప్రభువు చేయి చాచి రక్షించవలసి వచ్చింది. అతనిని సముద్రం మధ్యలో పడేసినప్పుడు నా ప్రభువు కాపాడవలసి వచ్చింది. ఏనుగుల కాళ్ళ కింద పడేసి త్రొక్కించినప్పుడు నారాయణుడు వెళ్ళి రక్షించవలసి వచ్చింది. అతను భగవంతుడిని ఎప్పుడు ప్రార్థించినా, నా ప్రభువు దయతో ఆ ప్రార్థనలకు స్పందించాడు. ప్రహ్లాదుడిని నా దేవుడు నిరంతరమూ ఏ ప్రమాదమూ రాకుండా వేచియుండి కాపాడవలసి వచ్చింది. అందువల్ల అతడిని చంపి వేయాలనుకొంటున్నాను."

"నేను చంపాలనుకున్న వారిలో మూడవది ద్రౌపది. ఆమెను నిండు సభలో దుశ్శాసనుడు వస్త్రాపహరణ చేస్తున్నప్పుడు నా కృష్ణుడిని దీనశరణ్యుడిగా ప్రార్థించింది. నా కృష్ణ భగవానుడు ఆమెను ఆ అవమానము నుండి కాపాడడానికి, భార్యలందరినీ వదిలి, ఎవ్వరికీ ఏమి చెప్పకుండా తక్షణమే అక్కడికి వెళ్ళవలసి వచ్చింది."

"చివరిగా నేను చంపాలనుకున్నది అర్జునుడు. కురుక్షేత్ర యుద్ధంలో నా ప్రభువును రథసారథిగా చేసి ఎంతో కష్టపెట్టాడు."

కృష్ణుని ప్రక్కనే ఉన్న అర్జునుడు ఈ సంభాషణ అంతా విని, ఆ బ్రాహ్మణుడి భక్తికి తల వంచుకున్నాడు. అటువంటి భక్తి తన భక్తి కంటే గొప్పది అని గుర్తించాడు.

**స్వామి! మనోభావముల (thoughts) నుండి అంతర్ జ్ఞానం (intuition) ఎలా తేడా తెలుసుకోవచ్చు?**

భగవాన్: మనోభావాలు (thoughts) మనసు నుండి ఆవిర్భవిస్తాయి కనుక అవి ద్వైతము. అంతర్ జ్ఞానం (intuition) ఏకం, అద్వైతం. మన అనుకూలానికి తగినట్లు ఒక మనోభావం పుట్టవచ్చు. కానీ అంతర్ జ్ఞానం అనేది మనసుకి, బుద్ధికి అతీతమైనది. ఇది సత్యాన్ని నేరుగా గుర్తించగలిగే శక్తి కనుక ధృడనమ్మకానికి ప్రతీకం. అందువలనే బుద్ధిగ్రాహ్యం అతీంద్రియం అంటారు, అంటే బుద్ధి కంటే అతీతమయినది.

ఒక మనోభావం తప్పు అవ్వొచ్చు, ఒప్పు అవ్వొచ్చు, కానీ అంతర్ జ్ఞానం నుండి వచ్చేది ఎప్పుడూ సత్యమే. మనోభావాలు ఎక్కువగా విషయసంబంధమైనవి, ప్రాపంచికమైనవి ఉంటాయి. కానీ అంతర్ జ్ఞానం, అంతఃకరణం (conscience) దైవత్వానికి సంబంధించినవి. మీ బుద్ధి ఒక్కొక్క సారి మీ భార్యనే అనుమానించే పరిస్థితులకు దారి తీయవచ్చు. ఒక్కొక్కసారి పిచ్చి కూడా పట్టించవచ్చు. కానీ అంతఃకరణం (conscience) లేక అంతర్ జ్ఞానం మీ అంతఃచైతన్యాన్ని మేలుకొలుపుతుంది.

**స్వామి! జీవితంలో సమాజ, నైతిక, శాస్త్రీయ, ఆర్థిక, రాజకీయముల వంటివి ఎన్నో ప్రభావాలు మాపై ఉంటాయి. వాటి గురించి మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను, అది తప్పైతే మన్నించండి. ప్రజలు సమత్వం**

**(equality),** సమానత్వం **(equanimity)** గురించి మాట్లాడుతుంటారు. అవి ఎలా సాధించవచ్చు**?** కొన్ని సమాజ సంఘాలు ఈ ఆదర్శాల కొరకు పాటు పడుతుంటారు**.** వాటిని ఎలా సాధించవచ్చు**?**

భగవాన్**:** సత్యాన్వేషణలో తప్పు లేదు. సమానత్వం, సమత్వం అనే రెండు పదాలు ఒకటే అర్థం కాదని, వేరు వేరు అర్థాలు ఉన్నాయని నీకు స్పష్టంగా అర్థమయ్యింది.

సమత్వం (equality) అనేది జీవికి అన్వయిస్తే, సమానత్వం (equanimity) అనేది సమాజానికి అన్వయిస్తుంది. సమత్వాన్ని ఎక్కడా, ఎప్పుడూ స్థిరపరచడానికి వీలు కాదు. నీ దేహం లోనే సమత్వం లేదు. ఎత్తు పల్లాలు ఉంటాయి. నీ ముక్కు, పొట్ట బయటకు ఉంటే, నీ గొంతు లోపలికి ఉంటుంది. నువ్వు ఒక స్తంభం కాదు కదా? ఇక భూమినే తీసుకో. అంతా సమంగా ఉంటుందా? కొండలు, లోయలు, పర్వతాలు, సముద్రాలతో ఎత్తు పల్లాలు కూడి ఉంటుంది కదా? మీరందరూ ఒకటే ఎత్తు, ఒకటే బరువు, ఒకటే రంగు ఉన్నారా? మీ భావాలు, కోరికలు, ఆశలు ఒకటేనా? ఎక్కడుంది సమత్వం?

ఇది నిరూపించడానికి ఒక చిన్న కథ. ఒక రాజు మారు వేషంలో తన రాజ్యాన్ని సంచరిస్తూ తన ప్రజల కష్టనష్టాలు గమనించాడు. వారి కష్టాలు తగ్గించాలనుకున్నాడు. అడవికి వెళ్ళి తపస్సు చేసాడు. భగవంతుడు అతని ఎదుట ప్రత్యక్షమై తన రాజ్యంలో సమత్వం స్థాపించి, ప్రజలందరూ సమంగా, సంతోషంగా ఉండడానికి అతనికి నూరేళ్ళు ప్రసాదించాడు.

ఇది విని రాణి కూడా వెళ్ళి దేవుణ్ణి ప్రార్థించింది. “భగవంతుడా, ప్రజలందరూ కూడా నూరేళ్ళు బ్రతికేడట్లు వరం ప్రసాదించండి. రాజు గారు మాత్రమే నూరేళ్ళు బ్రతికితే ఏమి లాభము?” భగవంతుడు ప్రజలందరికీ కూడా నూరేళ్ళు ప్రసాదించాడు.

అప్పుడు కొందరు పెద్దలు తపస్సు చేసి, భగవంతుని మెప్పించి, ఆ రాజ్యలక్ష్మికి కూడా నూరేళ్ళు ప్రసాదించమని కోరారు.

కొంత కాలానికి రాజు తన రాజ్యానికి తిరిగి వచ్చి అతి కష్టంతో తన రాజభవనం చేరుకున్నాడు. భగవంతుడు అందరినీ సమాన పరిచినందు వల్ల అందరూ రాజభవనాలలో ఉంటున్నారు.

రాజు రాణిని అడిగాడు, “వీధులన్నీ మురికిగా ఉన్నాయేంటి?” అని. ఆమె చెప్పింది, “ఇప్పుడు అందరూ సమానం అవడం వల్ల వీధులు ఊడ్చేవారు లేరు.” అప్పుడు రాజు తన స్నానానికి నీళ్ళు సిద్ధం చేయమని రాణికి చెప్పాడు. రాణి జవాబు చెప్పింది, “ఓ రాజా, ఇప్పుడు మనకు సేవకులు లేరు, అందరూ సమానం కనుక,” అని. ఆ రాజు తన తప్పు తెలుసుకున్నాడు. సామాజిక నియమం అంతా చెదిరిపోయిందని అర్థం చేసుకున్నాడు. వెంటనే మళ్ళీ దేవుణ్ణి ప్రార్థించాడు పాత క్రమం తెప్పించమని.

సమానత్వం (equality) నిర్వహిస్తే ఇలాగే ఉంటుంది. కానీ సమత్వం (equanimity) అందరూ సాధించవచ్చు. జీవితంలో ఒడిదుడుకులు, కష్టనష్టాలు వచ్చినా మనసు నిర్మలంగా ఉండగలిగితే అదే సమత్వం. అదృష్టమూ, దురదృష్టమూ ఒకటే విధంగా ఎదుర్కొన గలిగే మనసు ఉంటే అదే సమత్వం. పొగడ్తలతో పొంగిపోకూడదు, నిందలతో కృంగిపోకూడదు. ఆధ్యాత్మికంలో అన్నారు, ‘ఏకో వాసి సర్వభూతాంతరాత్మ,’ అంటే అందరిలో ఉండే భగవంతుడు ఒక్కడే.

ఆకలి దప్పికలు అందరిలో ఒకటే. కోరికలు వేరు, భావాలు వేరు, రుచులు వేరు ఉండవచ్చు. సమానత్వం (equality) అసాధ్యం. కానీ సమత్వం (equanimity) కొరకు అందరూ పాటు పడాలి.

వచ్చే వారం మరి కొన్ని ప్రబోధాత్మకమైన కథలు, ఆధ్యాత్మిక పాఠాలతో మళ్ళీ కలుద్దాం. ధన్యవాదములు.

ఓం సాయి రామ్